# మిడ్‌నైట్ ఛానెల్

**ఎం.ఆర్.రాజీ**

**అతను దానివైపే కన్నార్పకుండా చూస్తున్నాడు ట్రాన్స్‌లో వున్నట్టు. ఆమె అతని వైపు తినేద్దామన్నంత కోపంగా చూస్తోంది. ఆమె శరీరం మీద చీర అస్తవ్యస్తంగా వుంది. బ్లౌజు మొదటి హుక్కు ఫట్‌మని తెగిపోయింది. చీర మోకాలు దాటి పైకొచ్చి వుంది. ఆమె కళ్ళలో ఎరుపు! గోడమీద గడియారం పదకొండు గంటలను సూచిస్తోంది.**

"ఎంతసేపలా కన్నార్పకుండా చూస్తారు? పడుకుందాం రండి" అతనితో అందామె.

"అబ్బబ్బ విసిగించకు, నీకు నిద్రొస్తే నువ్వు పడుకో. నన్నెందుకు డిస్టర్బ్ చేస్తావు?" అతను దానివైపు నుంచి దృష్టిని మరల్చుకుండానే బదులిచ్చాడు కోపంగా.

ఒక్క క్షణం దాన్ని తన్ని తగలేయాలన్నంత కోపం వచ్చింది. ఎడమకాలితో తన్నేసి 'గెట్ లాస్ట్' అని అరవాలన్నంత కసి వచ్చింది. కానీ ఏమీ చేయలేని నిస్సహాయత.

ఎన్నో రోజులు...ఎన్నో నెలలుగా జరుగుతోందీ తతంగం. చాలా మందికి సిల్లీగా కనిపించొచ్చు తన సమస్య. కానీ తన సమస్యలోని 'లోతు' ఎంత మందికి తెలుసు?

కోపంగా చీరను శరీరం మీది నుంచి వేరు చేసి 'దాని' మీదికి విసిరేసింది. దానికీ, అతనికీ మధ్య ఆ చీర. అతను లేచి 'దాని' మీద నుంచి చీరను తీసి, లోలంగా, బ్లౌజులో వున్న భార్యను చూసి, చీరను ఆమె మీదికి విసిరేసి, మళ్ళీ మామూలైపోయి 'దాని' వంక చూడ్డంలో నిమగ్నమయ్యాడు.

'షిట్..షిట్..నా బదులు దాన్ని కట్టుకున్నా బావుండేది' ఆమె కోపంగా అనుకుంది. అంతే కాదు, మరో దారుణమైన ఆలోచన కూడా వచ్చింది. లంగా, బ్లౌజు కూడా విప్పి, అతని

## గెట్ లాస్ట్

మొహం మీదికి గిరాటేసి తన నిరసన తెలపాలన్న ఆలోచన అది.

అన్నంత పనీ చేసి, అలాగే పడుకుని పోయింది.

* * *

ఉదయం లేస్తూనే ఆమె చుట్టూ చేతులేసి "హాయ్ ప్రమదా డాలింగ్" అన్నాడు.

ఆమె కోపంగా అతని వైపు చూసింది. తర్వాత తనవైపు చూసుకుని, లేచి వెళ్ళి నైటీ వేసుకుని బాత్‌రూమ్ లోకి దూరింది.

ఆమె వచ్చేవరకూ వెయిట్ చేసి, తనే కిచెన్ రూమ్‌లోకి వెళ్ళి, వేడి వేడి కాఫీ తెచ్చి ఇచ్చాడు.

"ఈ ప్రేమ రాత్రి చూపించాల్సింది" అక్కసుగా అని అంత వేడి వేడి కాఫీ కూడా రెండు గుక్కల్లో లాగించేసింది.

"అయామ్ వెరీ వెరీ సారీ .డాళింగ్..అది నా వీక్నెస్..ఇవ్వాళ చూడు..నీకసలు నిద్రే లేకుండా చేస్తాను" చిలిపిగా ఆమె బుగ్గ మీద చిటికేసి, బాత్‌రూమ్ లోకి దూరాడు.

అక్కణ్ణుంచి అతను ఆఫీసుకు వెళ్ళేవరకూ అల్లరే. ఆ తర్వాత అతనాఫీసుకు వెళ్ళడం, తనింట్లో ఒంటరిగా వుండటం.

* * *

అటూ, ఇటూ పచార్లు చేస్తోంది ప్రమద.

భర్త ప్రవర్తన విసుగ్గా వుంది. కోపంగా వుంది. అసహనంగా వుంది. తనూ ఉప్పూ, కారం తింటుంది. తనకూ కోరికలు వుంటాయి. 'ఆడదానికి మనసూ, దాన్ని అట్టిపెట్టుకుని శరీరమూ, ఆ శరీరానికి స్పందనలూ, కోరికలూ ఉంటాయని ఈ మగాళ్ళు, ముఖ్యంగా మొగుళ్ళు ఎప్పుడు అర్థం చేసుకుంటారో....' బాధగా అనుకుంది.

ఎం.ఏ. సైకాలజీ చేసిన తను ఇలా ఆలోచిస్తుందేమిటి! తన సమస్యకు పరిష్కారం లేదా? ప్రపంచంలో పరిష్కారం లేని సమస్యలుంటాయా? ఉండవని ఎవ్వడో ఏ రచయితో చెప్పాడు. ఆమె ఆ..లో..చి..స్తూ..వుండగానే ఎదురుగా ఓ మేగజైన్. యధాలావంగా పేజీలు తిప్పుతూ, ఓ పేజీ దగ్గర ఆగిపోయింది. ప్రతి వారమూ చదివే పేజీలే అయినా ఈరోజు కొత్తగా తన సమస్యకు ఫ్యూచర్ చూపిస్తోంది.

వెంటనే లేచి, ఫ్రెష్‌గా తయారయి, హ్యాండ్ బ్యాగ్ భుజానేసుకుని బయల్దేరింది.

* * *

డాక్టర్ అమరం.

నేమ్ ప్లేట్ వేలాడుతోంది ఆ విశాలమైన క్లినిక్ ముందు.


అక్కడ క్యూ వుంది.

సమస్యలు తనకే కాదు. చాలా మందికి వున్నాయనుకుంది. అపాయింట్‌మెంట్ తీసుకుంది.

తన వంతు వచ్చేవరకూ వెయిట్ చేసింది.

* * *

"నమస్కారం డాక్టర్ గారూ...నా పేరు



ప్రమద. మీరిచ్చే పరిష్కార మార్గాలు ప్రతి వారం చదువుతూ వుంటాను. పాఠకుల సమస్యలు–మీరిచ్చే సమాధానాలూ..."

డాక్టర్ చిర్నవ్వుతో ఆపమన్నట్టు సైగ చేశారు. తన దగ్గరకు వచ్చేవాళ్ళు అభిమానంతో చెప్పే ముందు మాట ఇదే!

"చెప్పండి మీ సమస్య ఏమిటో?"

"మా వారు..." చెప్పింది ప్రమద.

"ఆయనే సమస్య అవ్వరు. ఆయన సృష్టించే సమస్య ఏదో వుంటుంది?"

"అవున్నిజమే! ఆయన మీద నష్టపరిహారం దావా కూడా వేద్దామనుకుంటున్నాను".

"ఎందుకు?"

"నేను ఎన్నో రాత్రుళ్ళు ఆయన వల్ల నష్టపోయాను".

"ఏవిధంగా?"

"ఆయన రాత్రుళ్ళు నా దగ్గరికి రావడం లేదు".

"పోనీ పగళ్ళు!".

"ఆఫీసులో డ్యూటీ చేయాలిగా!"

"ఓ..ఐసీ..మీ ప్రాబ్లం ఏమిటో స్పష్టంగా చెప్పండి".



## జనం టేస్టు

అమితాబ్ బచ్చన్ చూసి మెచ్చుకుని కావాలని మరీ తన సినిమా 'మృత్యుదాత'లో పెట్టుకున్న దలేర్ మెహిందీ పాట 'నానానానా నారే' సూపర్‌గా హిట్టయ్యింది కానీ సినిమా మాత్రం తుస్సుమంది. అయితే అమితాబ్‌నే అనుకరిస్తూ 'అనారీ నెం.1' సినిమాలో జానీ లీవర్ చేసిన పాట, డాన్సు మాత్రం జనానికి విపరీతంగా నచ్చేసిందిట. కేవలం ఆ పాట చూడ్డానికే జనం మళ్ళీమళ్ళీ వస్తున్నారట. ఇలా ఉంటుంది జనం టేస్టు అని విచిత్రంగా అంటున్నారు సినీ పెద్దలు.

"రాత్రుళ్ళు ఆయన 'దాని' ముందే కూచుని కన్నార్పకుండా చూస్తారు. నేనా సమయంలో పూర్తి నేకెడ్‌గా వున్నా పట్టించుకోరు సరి కదా! చలేస్తుందేమో బెడ్‌షీట్ కప్పుకోకూడదా అంటారు" కసిగా చెప్పింది ప్రమద.

"అయితే సమస్య మీ ఆయనది కాదు... అది..."

"అవును. అదే! దాని గురించి మా ఆయన్ని ఎలా కాపాడుకోవాలి? నా కోరికలు ఎలా తీర్చుకోవాలి?"

ఆయనిప్పుడు డాక్టరే దు. సైకాలజీ తెలిసిన మిత్రుడు. వైద్య పరమైన సలహాలే కాదు, మానసిక పరమైన సలహాలూ ఇవ్వగలరు.

"ఆల్‌రైట్..మీ సమస్యకు పరిష్కారం నేను చూపిస్తాను".

"చెప్పండి. నేనే కాదు. నాలాంటి వాళ్ళెక్కడైనా వుంటే వాళ్ళు కూడా మీరు చూపించే పరిష్కారం ప్రయోగించి, భార్యగా భర్తల నుంచి తమ హక్కులను రాబట్టుకోగలుగుతారు".

డాక్టర్ అమరం పరిష్కారాన్ని చెప్పారు.

ఆమె శ్రద్ధగా వింది. తను చదివిన సైకాలజీలోని పాఠాలనూ మననం చేసుకుంది.

"థాంక్యూ డాక్టర్" అంది కృతజ్ఞతాపూర్వకంగా ఆమె.

"వెల్‌కమ్...మిమ్మల్ని అభినందిస్తున్నాను. సమస్య వచ్చినప్పుడు కృంగిపోకుండా, సిగ్గు పడకుండా ధైర్యంగా దానికి పపరిష్కారం వెతుక్కోవాలన్న ఆలోచన మంచిదే!"

"ఎగ్జాట్లీ.." అందామె.

ఆ తర్వాత అక్కణ్ణుంచి ఆమె సెలవు తీసుకుంది.

* * *

ఆఫీసు నుంచి వస్తూనే డ్రెస్ మార్చుకుని దాని ముందు పళ్ళికిలిస్తూ కూచుండి పోయాడతను.

ఆమె రోజూలా చిటపటలాడలేదు. నీట్‌గా తయారైంది. మల్లె చెండు జడలో తురిమింది. పెర్ఫ్యూమ్ స్ప్రే చేసుకుంది. ట్రాన్స్‌పరెంట్ బ్లౌజు వేసుకుంది.

అసలే అందమైన ఫిగర్ ఆమెది.

నవ్వితే బుగ్గలు సొట్టలు పడతాయి. ఆమె సన్నని నడుము మీద మడత ఓ స్పెషల్ ఎట్రాక్షన్. వెరసి ఆమె ఒక వీనస్.

రోజూ చిటపటలాడే ఆమె ఆ రోజు ప్రశాంతంగా వుండటం అతనికి ఆశ్చర్యమే కలిగించింది. అతని దరిదాపులకు కూడా రాలేదామె.

* * *

రాత్రి పదవుతుండగా పడగ్గదిలోకి అడుగు పెట్టింది. అతనింకా 'దాని'వంకే చూస్తున్నాడు.

ఆమె అతన్ని ఏమీ అనకుండా అలాగే అటు తిరిగి పడుకుంది వెల్లకిలా. మల్లెల వాసన గుభాళిస్తోంది. ఇంపోర్టెడ్ పెర్ఫ్యూమ్ ఆ గదిలో సువాసనలను వెదజల్లుతూ వుంది. ఆమె అలా తిరిగి ఒళ్ళు విరుచుకుంది.

కను చివరల నుంచి ఆమెను గమనించాడు. ఆమె ఏ మాత్రం కోరిగ్గా వైపు చూడ్డం లేదు. రోజులా అతడిని ఇన్వయిట్ చేయడం లేదు. కవ్వించడం లేదు. కౌగిట్లోకి రమ్మని ఆహ్వానించడం లేదు.

అతనిలో విభ్రాంతి, దిగ్భ్రాంతి.. ఆలోచన.

చాలా కామన్ సైకాలజీ. రోజూ జరిగే పని. క్రమం తప్పితే కలిగే ఆలోచనే.

అతనా రోజు 'దాని' మీద కాన్సంట్రేట్ చేయలేకపోయాడు. ఆమె తన భంగిమని మార్చి ఓ కాలుని పైకి లాక్కుంది. చీర పైకి జరిగి ఆమె మోకాలి భాగం పసువు ఛాయతో మెరుస్తూ...

అతను గుటకలు మింగాడు. ఆమె మత్తుగా కళ్ళు మూసుకుని ఏదో గొణుక్కుంది.

* * *

నాలుగు రోజులుగా అతనికి మనసులో మనసు లేదు. భార్య ప్రవర్తన మింగుడు పడ్డం లేదు. ఈ మధ్య 'దాని' మీద కూడా ఏకాగ్రత చయవలేకపోతున్నాడు. రెండు సార్లు మధ్యాహ్నం వేళ ఇంటికి కాల్ చేస్తే ప్రమద ఫోన్ లిఫ్ట్ చేయలేదు. అంటే బయటకు వెళ్ళింది. ఏ వ్యాపకమూ లేకుండా, తనే వ్యాపకంగా బ్రతికే ప్రమద...గోపాలకృష్ణలో కలవరం.

తన బ్రతుకు బండి 'గాడి' తప్పతోందా!

ఓరోజు నిద్రలో 'కృష్ణా' అంది. మరో రోజు 'మనోహర్' అంది. ఇంకో రోజు 'యదువంశీ' అంది.

'ఏం జరుగుతోంధి? 'దాని' మీద వ్యామోహంతో..తను ఆ పిచ్చిలో వుండగా...షిట్!..తల విదిల్చాడు. తన ప్రమద...ప్రపంచంలోని అందమంతా నింపుకున్న తన ప్రేమరాణి...ఒకప్పుడు రేయింబవళ్ళు ఆఫీసులు కూడా ఎగ్గొట్టి ఆమెతో పరస లోకాలను (అచ్చు తప్పు కాదు) చుట్టి వచ్చిన తను ...ఈ మధ్య...తనకేమయింది?' మళ్ళీ 'షిట్!' అనుకున్నాడు.

ఈసారి...తన తప్పని సరిదిద్దుకోవాలి. రోజులా ప్రమద తన కోసం ఎదురు చూసేలా చేసుకోవాలి. ప్రమద లేకుండా తను బ్రతకలేడు.

* * *

హుషారుగా స్వీట్ ప్యాకెట్, మల్లెపూల మాలతో యింటికొచ్చాడు. ప్రమద క్యాజువల్‌గానే తయారైంది. ఆమెలో కొత్త అందాలు, తను చూడని అందాలు...కాదు...కాదు...తాను ఇంతవరకూ నిర్లక్ష్యంగా పట్టించుకోని అందాలు...

"ప్రమా డాలింగ్.." అన్నాడు దగ్గరకు లాక్కుంటూ.

"ముందు పాపం దాని సంగతి చూడండి..." అంటూ అతని నుంచి విడిపడింది.

కలుక్కుమంది అతని మనసు. వెంటనే సర్ది చెప్పుకున్నాడు. తనిన్నాళ్ళూ ప్రమదను నిర్లక్ష్యం చేయలా? దానికి శిక్ష కావలసిందే!

## కాశ్మీర్ లో ప్రీతీజింటా

తెలుగు కుర్రకారుని పాలుగారే తన అందాలతో నిద్ర లేకుండా చేస్తున్న ప్రీతిజింటా అటు బాలీవుడ్‌లో కూడా బాగానే పేరు సంపాదించు కుంటోంది. ఈ మధ్యే వినోద్ చోప్రా తీస్తున్న 'కాశ్మీర్' అనే సినిమా కోసం యూనిట్‌తో కలిసి కాశ్మీర్ వెళ్లిన ప్రీతీజింటా అక్కడి అందాలు చూసి గుమ్మయి పోయి అంతా తిరగి చూడాలనుకుందట. కానీ సెక్యూరిటీ ప్రాబ్లమ్స్ వల్ల కుదరదన్నారట. ఏమిటో మన దేశంలోనే మనకి రక్షణ లేదు అని స్టేట్‌మెంట్లు ఇస్తోంది. రాజకీయాల్లో చేరే ఆలోచన ఏమైనా ఉందేమో!

వెంటనే బాత్‌రూమ్‌లోకి దూరి సబ్బు అర గదీశాడు. ఫ్రెష్‌గా తయారయ్యాడు. 'దాని' వంక చూసి కూడా టెంప్టవ్వలేదు ఈసారి. లేకపోతే తన కొంప కొల్లేరవుతుంది.

* * *

రాత్రి పది కూడా కాలేదు.

కిచెన్ పనులన్నీ పూర్తి చేసి బెడ్రూంలోకి వచ్చింది.

దాన్ని వదిలేసి పిల్లిలా వచార్లు చేస్తోన్న మొగుణ్ణి చూసి ఆమె పెదాలపై చిర్నవ్వు విరిసింది. 'లైన్లోకి వస్తున్నారట్టుంది అయ్యగారు!' అనుకుంది. అతనికి తన నవ్వు కనిపించకుండా అటు వైపు తిరిగి పడుకుంది.

"ఏయ్! ఏంటి అటు తిరిగావు? నిన్ను పెళ్లి చేసుకుని ఇలా 'షో' కేసులో బొమ్మలా వుంచడానికా?" అన్నాడు ఆమెను తనవైపు తిప్పకుని.


"మరి!"

"ఇలా నలిపి. నా కౌగిలిలో ఉతికి ఆరేయడానికి" అంటూ ఆమెను దగ్గరికి లాక్కుని, ఆమె ఒంటి మీది ఆచ్ఛాదనలు తొలగిస్తున్నాడు ఆత్రంగా.

తనా సుఖానికి దూరమై ఎన్ని నెలలైంది? ఎన్ని అందమైన రాత్రులను మిస్ చేసుకున్నాడు..అతను ఆలోచించడం మాని, మరోసారి అలాంటి పొరపాటు చేయకుండా, అందుకు ప్రాయశ్చిత్తంగా, తాను మిస్సయిన రాత్రులను ఈ 'రాత్రే' భర్తీ చేసుకోవాలన్న ఉబలాటంలో అతడు.

* * *

అతని చేతులు పాల మీగడ లాంటి ఆమె






శరీరంమీద నాట్యం చేస్తున్నాయి. ఆ నును వుదనానికి నిలవలేక జారుతున్నాయి. ఎక్కడెక్కడో స్పృశిస్తున్నాయి. అందమైన నడుం మీద పుట్టుమచ్చని పెదవులతో చుంబించాడు. ఆమె తట్టుకోలేక చెలరేగి అతని జుత్తును చెరిపేసింది.

విపరీతమైన మోహావేశంతో అతను ముద్దల వర్షం కురిపిస్తుంటే ఆమె ఆగలేకపోతోంది. అతడు హోరాహోరీగా పోరాడుతున్నాడు. ఆమె అతనితో యుద్ధం చేస్తూనే, అతని గెలుపుకు సహకరిస్తోంది. కరిగిపోయే కాలంలో ఉద్వేగం, కాలిపోయే కోరికల్లో కసి..వెరసి ఇద్దరి ఉచ్ఛ్వాస, నిశ్వాసాలతో ఆ గది శోభనపు తొలి నాటి రణ క్షేత్రమే అయింది.

అతను ఆమె మీద వాలిపోయి, మత్తుగా, మనస్ఫూర్తిగా చెమర్చే కళ్లతో అన్నాడు–

"ప్రమదా...నన్ను విడిచి వెళ్ళొద్దు"

"కృష్ణా, యదువంశీ...మనోహరా..అన్నీ నువ్వే కదా నా గోపాలా" అందామె చిలిపిగా.

అతనికర్థమై, ఆమె ఆవేదన అవగతమై మనసు ఆర్ద్రమైంది.

"ప్రమదా! అయామ్ సారీ! 'దాని' మోజులో నిన్ను నిర్లక్ష్యం చేసి, నాకు నేను తెలియకుండా అందమైన రాత్రుళ్ళను మిస్ చేసుకున్నా!" అంటూ కోపంగా తమ మధ్య అడ్డుగా వున్న 'దాని' వైపు చూసి అటు తిరిగాడు. ఆ ఒత్తిడిలో రిమోట్ ఆన్ అయ్యింది.

దానిమీద ఓ రూపం...

"చూడండి..అదెలా విప్పదీసి, మీ వైపు చూస్తోందో! ఎదురుగా 'అది' అనబడే 'ఇడియట్ బాక్స్' అని పిలవబడే టీవీని చూపిస్తూ– వెళ్ళండి... పిలుస్తోంది... గుడ్‌నైట్" అంది ప్రమిద.

'గెట్‌లాస్ట్' అని అరచి, రిమోట్ గోడకేసి విసిరాడు గోపాలకృష్ణ. అదిరిపడింది ప్రమద.

"నిన్నుకాదు డాలింగ్.... దాన్ని ... మరీ నన్ను పిచ్చివాణ్ణి చేస్తోంది. ఇవాళటి నుంచి, నువ్వే నా బలం, నువ్వే నా వీక్నెస్..." అన్నాడు.

"మరి అగి...?". "సరదాగా ఓ మంచి ప్రోగ్రాం వచ్చినప్పుడు సరేనా..." అంది అతణ్ణి అల్లుకుపోతూ ప్రమద.

అవునన్నట్టు తలూపలేదు. ఆమెను వాటేసుకున్నాడు. 'గుడ్‌నైట్' అందామె మళ్ళీ.

"నో గుడ్ నైట్ ప్లీజ్! రేపు గుడ్ మార్నింగ్ చెప్పకునే వరకూ ఈ నైట్ అంతా బెడ్‌నైటే" అన్నాడు.

వాళ్ళిద్దరి సరసాన్ని చూస్తోన్న ఆ ఇడియట్ బాక్స్ నిశ్శబ్దంగా వుండిపోయింది.

రాత్రి పది తర్వాత నువ్వు 'గెట్‌లాస్ట్' అనుకుంది మనసులో ప్రమద ఆ టీవీ వంక చూస్తూ!

అతను మాత్రం ఆమె శరీరాన్ని ఆక్రమించుకుంటూ తన పని తాను చేసుకుంటూ పోతున్నాడు.

(రాత్రి పది దాటాక, టి.వి. కట్టేసి, దానికి 'గెట్‌లాస్ట్' అని ముద్దుగా గుడ్‌నైట్ చెప్పేసి, మీ రొమాంటిక్ మూడ్‌ని ఇన్వయిట్ చేయండి. లేకపోతే రొమాంటిక్ వార్లు తలెత్తే ప్రమాదం వుంది. ప్రతి ఇంట్లోనూ ప్రమద వుంటుంది మరి)